


సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
మంగళవారం 28 జనవరి 2025







# పర్యాటక కేంద్రంగా సింగూర్ ప్రాజెక్ట్ ను అభివృద్ధి చేస్తాం

**: దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి**

- ✦ అధికారులతో కలిసి సింగూరు ప్రాజెక్టు పరిరక్షణంగా మార్చడానికి క్షేత్రస్థాయి పర్యటన చేసిన మంత్రి.
- ✦ ప్రాజెక్టు ఐలాండ్ లోని వాచ్ టవర్ పై రెస్టారెంట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు కు చర్యలు.
- ✦ ప్రాజెక్టు దిగువ భాగంలో 29 ఎకరాల్లో రెస్టారెంట్ ఆధునిక కాటేజీల ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించిన మంత్రి



మిగతా 4లో



# ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రతిష్ట ప్రణాళిక : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

# పదవి లేకున్నా ప్రజా సేవ చేయాలి

**✦ : ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత రెడ్డి - పదవి విరమణ పొందిన మున్సిపల పాలకవర్గానికి ఘన సన్మానం**







మిగతా 5లో

# అక్రమ వెంచర్లకు పంచాయతీ అధికారులు సపోర్టా??

**శ్రీ రిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్ లో అక్రమాలు.**
**అక్రమాలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యమేలా?**



కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మన్నాసన్పల్లి గ్రామం అంటే భూ అక్రమాలకు రోజు రోజుకు అడ్డాగా మారుతుంది అనే కథనం దినపత్రికలలో ప్రచురించగా చర్యలు లేవు. వివరాల్లోకెళ్తే మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 196,194,16, లో హైదరాబాద్కు చెందిన బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొండాపూర్ రెవెన్యూ ముని దేవునిపల్లి, మనసాన్పల్లి, లక్ష్మారెడ్డి గూడెం, గ్రామాల రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి శ్రీ రిధి హాబీట్రేడ్స్ ఎల్.ఎల్.పి రఘునాథ్ డెవలపర్స్ పేరుతో నాలా కన్వర్షన్స్ చేసుకొని . పెద్దపెద్ద వాగులను ఇరిగేషన్ అధికారుల సహాయంతో చిన్నగా మార్చి తమ వెంచర్ కు అనుకూలంగా నాలాలపై అద్భుతమైన రోడ్లు ఏర్పాటు చేశారు. రోజుకో మాట మారుస్తున్న పంచాయతీ అధికారులు. వివిధ పత్రికల్లో ప్రచురించిన చర్యలు శూన్యం. శంకర్పల్లి నుండి వికారాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న మనసాన్పల్లి గ్రామ సర్వేనెంబర్ 196, 194 లో వెంచర్ యజమానులు 35 గుంటలు గ్రామానికి గిఫ్టుగా చేసి ఆ తర్వాత మమ్మల్ని ఎవరేం చేస్తారులే అనే ఉద్దేశంతో 196 సర్వే నెంబర్లో ప్రహరి గోడ,ఆర్చ్ నిర్మాణం పనులు నేల రోజుల నుండి కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణం వద్దకు వెళ్లి2వ నోటీస్ ఇవ్వకుండా వెలుతిరిగిన పంచాయతీ అధికారులు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు గ్రామపంచాయతీ అధికారులు అక్రమంగా నిర్మాణాలు వెంచర్ కు అక్రమ నిర్మాణాలు నిలుపుట కొరకై 18-01-2025 రోజున మొదటి నోటీసు జారీ చేశారు. సోమవారం అక్రమంగా నిర్మిస్తున్న వెంచర్ వద్దకు వెళ్లి ఫోటోలు తీసుకొని వారికి నోటీసు ఇవ్వకుండా కార్యాలయం నుండి సాంకేతిక కారణాల వల్ల నోటీసులు ఇవ్వలేదన్నారు అక్రమ నిర్మాణాలు చేస్తున్న వెంచర్ పై పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పదవీకాలం ముగిసినా ప్రజాసేవలో భాగస్వాములు కావాలి
## వీడ్కోలు సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



చేర్యాల :-చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్ లు ఐదేళ్ల పాలన గడువును ముగించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాల యం మీటింగ్ హాల్ లో సోమవారం ఏర్పాటు చేసిన వీడ్కో లు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ముందుగా గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రజ లకు తమ వంతు సహాయ సహకారాలు అందించినందు కు ఛైర్మన్, కౌన్సిలర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.నాకొచ్చిన నిధుల నుంచి గ్రామాలు, పట్టణాలలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పనిచేశాను. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మున్సిపాలిటీలను అభి వృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు.చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.10కోట్లు నిధులు మంజూరు చేయించాను.చేర్యాలలో ఒక మంచి రాజకీయం ఉంది..ఎన్నికల వరకు రాజకీయం.మిగితా సమయంలో అందరం కలిసి ఉంటాం.ఏ సమస్య కోసం వచ్చిన పార్టీలకు అతీతంగా కృషి చేస్తాను..మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ఐదేళ్లుగా నిరంతరం కృషి చేశారు.పదవితో సంబంధం లేకుండా ప్రజాసేవలో నిరంతరం కృషి చేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభించి తగిన పదవులు వరిస్తాయి.రాబోయే కాలంలో ప్రజాసేవలో ఉంటూ మరెన్నో పదవులు సాధించాలని కోరుకుంటున్నా.అనంతరం ఒక్కొక్కరు కౌన్సిలర్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఐదేళ్ల కాలంలో ప్రజలకు సుపరిపాలన అందించినందుకు ఆయన వారిని అభినందించారు.కులమతాలకు ఆతీతంగా నెలకు 5నుంచి6వేల మందికి వైద్యసేవలు అందిస్తున్నాం.భవిష్యత్ లో ఏ పార్టీతో సంబంధం లేకుండా జనగామ నియోజకవర్గ ప్రజలకు నాలుగేళ్ళు ఆరోగ్య సమస్యలను కచ్చితంగా తీరుస్తానని మాట ఇస్తున్నాను.మొట్ట మొదటి గా అసెంబ్లీలో చేర్యాల రెవిన్యూ డివిజన్ గురించి నేను మాట్లాడాను.ప్రభుత్వంలో లేకున్నా సమస్యలను ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నా.అని తెలిపారు.

## సిపిఎస్ రద్దుచేయుటకై తహశీల్దార్ కు వినతిపత్రం



తూప్రాన్: మేజర్ న్యూస్: తూప్రాన్ ఎమ్మార్వో కార్యాలయంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సి.పి.యస్) కు ప్రత్యామ్నాయంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యునైటెడ్ పెన్షన్ పథకం (యు.పి.ఎస్) పథకంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా సిపిఎస్ ను పూర్తిగా రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తూప్రాన్ మండల పి.ఆర్.టి.యు.టి.యస్ నాయకులు మండల తహసిల్దార్ విజయలక్ష్మి కు వినతి పత్రాన్ని అందజేశారు. 01ఏప్రిల్ 25 నుండి కేంద్రప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధపడి, రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయం కోరిన సందర్భంలో ఉద్యోగ,ఉపాధ్యాయులు తమ తీవ్ర నిరసనను తెలియచేస్తూ నేడు పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి యు.పి.యస్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కేంద్రప్రభుత్వం తీసుకురానున్న యు.పి.యస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకించి, మ్యానిఫెస్టోలో పేర్కొన్నవిధంగా సి.పి యస్ ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ఉపాధ్యాయులకు వర్తింప చేయాలని కోరారు కార్యక్రమంలో తూప్రాన్ మండల పి.ఆర్.టి.యు.టి.యస్ అధ్యక్షులు రమేష్ గంగాల, ప్రధాన కార్యదర్శి సంగిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## పట్టణంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ మున్సిపల్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ కమిషనర్ ఉమా, మున్సిపల్ ఛైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ చింత గోపాల్ జాతీయ జెండా ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాని రచించి 76 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగం వల్ల బడుగు, బలహీన వర్గాలకు మరియు మధ్యతరగతి ప్రజలకు, మహిళాలకు రిజర్వేషన్ లు కల్పించడం జరిగిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రిజర్వేషన్ల వలన అందరు చట్ట సభలో కొలువై ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఐ మహేష్ గౌడ్ సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో పట్టణ సీఐ



మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పట్టణ సీఐ మహేష్ గౌడ్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్ఐ, కానిస్టేబుల్, హెూంగార్డ్ లు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలిగిద్ద మండలం మెగాతండా కు చెందిన ప్రేమ్ సింగ్ భార్య మరియు మోగా తాండకు చెందిన కిషన్ నాయక్ కుమారుడు ప్రేమ్ కుమార్ ఇటీవల మరణించగా మరియు అదే తాండకు చెందిన మీరాబాయి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని సోమవారం వారి స్వగ్రాహానికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట సిర్గాపూర్ మండల తాజా మాజీ కో ఆప్షన్ సభ్యులు బషీర్,మాజీ సర్పంచ్ కిషన్, ఆత్మ డైరెక్టర్ వెంకట్, నాయకులు మహేందర్, లక్ష్మణ్ నాయక్, కిషన్, బాబు, వసురం భీమ్ సింగ్, మోన నాయక్, మహేందర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్‌లో కార్మిక కుటుంబానికి భరోసా



తోగుట, మేజర్ న్యూస్: వారం రోజుల క్రితం మ-రణించిన లింగాల స్వామి కార్మికుడి కుటుంబాన్ని తెలంగాణ ప్రైవేటే ఉద్యోగుల సంగం జిల్లా అధ్యక్షులు పాగల రాజిరెడ్డి సోమవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు. ఉల్లెంగలసాయి. చిక్కుడు స్వామి, రమేష్ , గొడుగు శ్రీనివాస్, బర్రెంకల రాజు, లింగాల చంద్రయ్య.మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలి - గౌడ కులస్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### : రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



కౌడిపల్లి మేజర్ న్యూస్: గౌడ కులస్తుల సంక్షేమానికి ఏడుపాయల వనదుర్గ భవాని సన్నిధిలో గౌడ భవన నిర్మాణానికి స్థలాన్నికేటాయించాలని రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నీ రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రందుర్గా గౌడ్ లు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరణలో భాగంగా కోరడం జరిగింది. అనంతరం పిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తప్పకుండా స్థలాన్ని కేటాయించేలా కృషి చేస్తానని వెంటనే మెదక్ జిల్లా శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ కు ఫోన్ చేసి విషయాన్ని వివరించగా స్పందించిన ఎమ్మెల్యే స్థలం కేటాయింపు విషయంలో సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి స్థలం కేటాయించేలా చూస్తానని ఈ సందర్భంగా హామిని ఇచ్చారు. రాబోయే రోజులలో గౌడ సామాజిక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని, గౌడ సంఘాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామని, బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలప్రభు త్వమని రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శివన్న గూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రసన్నకు ఉత్తమ అవార్డు

కొండాపూర్ మేజర్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించి నందుకు శివన్న గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శికి ప్రశంసా పత్రం కలెక్టర్ వల్లూరి క్రాంతి. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతులమీదుగా అవార్డు అందుకోవడం. శివన్న గూడెం గ్రామ ప్రజలు సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపిన మాజీ



సర్పంచ్ వినోద్ నాయక్. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ప్రసన్న మాట్లాడుతూ తనకు సహకరించిన గ్రామస్తులకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



కొండాపూర్ మేజర్ న్యూస్ :మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామానికి చెందిన సంద గళ్ళ ప్రకాష్. గుడ్డి సుధాకర్ ఇద్దరికీ 51 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా అందజేసినట్లు బి ఆర్ ఎస్ నాయకులు ఎర్రోళ్ల రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి వైద్య ఖర్చులకోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినందుకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రాజు. మండల పార్టీ అధ్యక్షులు విట్టల్. జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి. మాజీ సర్పంచ్ రుక్కుద్దీన్. నాయకులు రామ్ చందర్. ఇంద్రారెడ్డి. పాండురంగం. రాములు., శ్రీధర్ రెడ్డి. శ్యామ్ రావు. సంతోష్ రెడ్డి. ప్రవీణ్. అరవింద్ రెడ్డి. సుఖానంద్ రెడ్డి పాల్గొన్నారు.

## మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామంలో సోమవారం కార్యక్రమంలో భాగంగా మన బాచేపల్లి గ్రామంలో మమత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిర%శీ% కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా మన గ్రామపంచాయతీ ఆవరణంలో చాలామంది గ్రామ ప్రజలు పాల్గొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు వారికి అవసరమైన వైద్య చేయడం జరిగింది మరియు మందులు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ యువకులు పెద్దలు తిరుపతి రెడ్డి పత్తి గారి శ్రీకాంత్ పాల్గొని మమత హాస్పిటల్ సిబ్బందికి మా బాచేపల్లి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచయతీ సిబ్బంది యువకులు గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జాతరకు ఆహ్వానం



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 2 వ తేదీన జరగబోయే శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి జాతరకు రావలసిందిగా గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంద్రం దుర్గ గౌడ్ ని ఈ సందర్భంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శంకర్ గౌడ్, కిషోర్ గౌడ్ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలి : అక్బర్ పేట భూంపల్లి తహసీల్దార్ కి వినతి

### : టీసిఎఫ్ ఆధ్వర్యంలో తహశీల్దార్, ఎస్ఐ లకు సన్మానం

దుబ్బాకఅర్సి/అక్బర్ పేట భుంపల్లి సూర్య మేజర్ న్యూస్: పెండింగ్ లో ఉన్న రెవెన్యూ భూముల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా కమిటీ సభ్యులు అక్బర్ పేట భూంపల్లి మండల తహసీల్దార్ చంద్రశేఖర్ కలిసి విన్నవించారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో కలిసి పలు రకాల రెవిన్యూ సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలు కొత్తగా వచ్చే భూమాత చట్టంలో పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ముందు రైతు భరోసా, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను పేదప్రజల అందించేలా చూడాలనికోరారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేస్తున్న రేషన్ య్యం, రైస్ మిలర్లలో జరుగుతున్న మోసాలను గుర్తించి రైతులకు ఉపశమనం కలిగించాలని అన్నారు. తదనంతరం భూంపల్లి ఎస్ఐ వడ్లకొండ హరీష్ గౌడ్ను రోడ్డు భద్రత, అక్రమ రవాణా, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఎల్ఈడి ల ద్వారా అవగాహన చేయాలని సూచించారు.



తదనంతరం ఎమ్మార్వో చంద్రశేఖర్, ఎస్ఐ హరీష్ గౌడ్ లను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కుంబాల రవీందర్, జిల్లా సెక్రటరీ భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా ఈసీ మెంబర్లు బండమీది మల్లయ్య, దుబ్బాక పర్శారాములు, తదితరులు ఉన్నారు.

## ఎంఈవో అంజాగౌడ్ కి కన్స్యూమర్ ఫోరం అభినందన
## విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడంలో ఎంఈవో కృషి అభినందనీయం

దుబ్బాక ఆర్సీ అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండలంలో జిల్లా స్థాయిలో విద్యా సంస్కృతి సంబరాలు నిర్వహించి విద్యార్థుల్లో దాగి వున్న నైపుణ్యాన్ని వెలికితీయడంతో విశేష కృషి చేసిన ఎంఈవో అంజాగౌడ్ ను కన్స్యూమర్ ఫోరం జిల్లా కమిటీ సన్మానించారు. ఈ మేరకు సోమవారం అక్బర్ పేట భూంపల్లి ఎంఈవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చదువుతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా వారిలోని నైపుణ్యాన్ని మెరుగుపర్చడానికి విద్య సంస్కృత సంబరాలు నిర్వహణ ,గత కొన్ని సంవ్సరాలుగా పోతారెడ్డిపేట ప్రైమరీ పాఠశాలను, మాదన్నపేట ప్రైమరీ స్కూల్స్ అభివృద్ధికి పాటుపడుతున్న ఎంఈవో కృషి అభినందనీయమని కొనియాడారు. బడి ఈడు పిల్లలు బడులో ఉండాలని, ఇటుక బట్టి, హొటళ్ళు, ఇతర పరిశ్రమల్లో పని చేసే బాలకార్మికులను గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలో పెద్దయెత్తున విద్యా సంస్కృతిక సంబరాలు నిర్వహణ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి సేవలు అభినందనీయమని టీసీఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్



కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా సెక్రటరీ భాస్కర్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్లు బండమీది మల్లయ్య, దుబ్బాక పర్శారాములు, తదితరులు పాల్గొన్నారు.

## దేహధారుడ్యంపై యువతకు పోటీలు విజేతలుగా 60 కేజీల కేటగిరి లో వరుణ్ - *70 కేజీ ల కేటగిరి లో ముక్రం*



పటాన్ చెరు మేజన్ న్యూస్....పటాన్ చెరు పట్టణంలోని పర్ఫెక్ట్ జిమ్ లో దేహధారుడ్యంపై యువతకు పోటీలు నిర్వహించారు. ఆదివారం రాత్రి పటాన్చెరు పట్టణంలో పర్ఫెక్ట్ యజమాని ఆధ్వర్యంలో ఈ పట్టణ యువతకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. డెడ్ లైఫ్, చెస్ట్ ప్రెస్స్వుట్స్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో 60 కేజీ ల కేటగిరి లో వరుణ్70 కేజీ ల కేటగిరి లో ముక్రం విజేతలుగా నిలిచారు. పట్టణంలో తొలిసారిగా ఫిట్నెస్ పోటీలు జరగడంతో యువత ఆసక్తిగా తరలివచ్చారు క్రీడాకారులు పోటాపోటీగా బరువులని ఎత్తి తమ ప్రవీణ్యాన్ని చాటి చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు పృథ్వీరాజ్ విజేతలను అభినందించి, బహుమతులు ప్రధానం చేశారు. వె-ంమొంటోతో పాటు పార్టిసిపేట్ సర్టిఫికెట్ అందజేసి విజేతలను ప్రశంసించారు. పటాన్ చెరు పట్టణంలో ఫిట్నెస్ పై యువతకు ఆసక్తి పెరుగుతున్నదన్నారు. ప్రతి యువతి, యువకుడు ఫిట్నెస్ పై శ్రద్ధ చూపించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. మధ్య వయస్కులు కూడా తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనేది వాస్తవమని అందరూ ఆరోగ్యలపై శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. ఆధునిక జీవులు ఆరోగ్యాల పరిరక్షణకు ఎంతగానో సహాయపడుతున్నాయి అన్నారు. పర్ఫెక్ట్ జిమ్ యజమాన్యం పోటీలు పెట్టి యువతకు ఫిట్నెస్ పై ఆసక్తి పెంచిందని కొనియాడారు. ఇకమీదట నిర్వహించే ఫిట్నెస్ పోటీలకు అండగా నిలుస్తానని తెలిపారు. వ్యామము నిత్యజీవితంలో భాగం కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ పి ఆదిత్య రెడ్డి నారాయణ, ట్రైనర్ రఘు, నరేష్, క్రాంతి .శెంకర్ మధు. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం - మానవ సేవే మాధవ సేవ



పటాన్ చెరు మేజర్ న్యూస్ : శీ కృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం అశోక్ నగర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ సప్పన్న దేవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ యొక్క రక్తదానం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడానికి గల ముఖ్య ఉద్దేశాన్ని ఆయన తెలియజేశారు చాలామంది తలసీమియా వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. తలసీమియా వ్యాధి అంటే ఏంటి? అది ఎందుకు వస్తుంది ?రక్తంలో హెచ్ బి ఏ2 లెవెల్ 3.5 శాతానికి మించి ఉంటే వాటిని తలసీమియా వ్యాధిగ్రస్తులంటారు. ఈ వ్యాధి గ్రస్తులకు చికిత్స లేదు. ప్రతి 15 రోజులకొకసారి బిడ్డకి రక్తం ఎక్కించకపోతే ప్రమాదం. రక్తదానం - నిజాలు1). రక్తదానము సురక్షితము, బాధలేనిది మరియు బరువు పెరుగుటకాని తరుగుట కాని జరగదు 2). ఒక్క యూనిట్ రక్తదానము (250మి.లీ) వలన ముగ్గురి పిల్లల ప్రాణములు రక్షించబడును. 3.) మన శరీరంలో సుమారు 6 లీటర్ల రక్తము కలదు. 4). రక్తదానము చేసిన తరువాత 24 గంటల్లో తిరిగి మన శరీరమునకు కావలసిన రక్తము తయారు అగును. 5.) 18 నుండి 60సం.ఎ వయస్సుగల స్త్రీలు మరియు పురుషులు రక్తదానం చేయవచ్చు. 6). సంవత్సరానికి రెండు సార్లు రక్తదానమును చేయుటవలన ఆరోగ్యానికి మంచిది. సంవత్సరమంతా మన కోసం మనం కష్టపడుతున్నాం. ఈ ఒక్క రోజు తలసీమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు రక్త దానం చేసి సహాయపడదాం. అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జైపాల్, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: పదవ తరగతి వార్షిక పరీక్షలు త్వరలోనే జరగనున్న సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రధాన ఉపాధ్యాయుడు,ఎంఈఓ బచ్చలి సత్తయ్య సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,పరీక్షల కోసం విద్యార్థులను ఉపాధ్యాయులు సన్నద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలమైన పునాదివేసే పదవ తరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాం గత రెండు ఏళ్లలో పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి మండలంలోని అగ్రస్థానంలో నిలిచాము. తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లలకు సెల్ ఫోన్లు టీవీ లకు దూరంగా ఉంచాలని విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. పాఠశాలకు రెగ్యులర్గా పంపాలని స్పెషల్ క్లాస్ లో కూడా సమయానికి పంపాలని ప్రాక్టీస్ టెస్టుకు హాజరయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులువిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ద

## విద్యతోపాటు నైపుణ్యం కూడా కలిగి ఉండాలి

**తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి,ఎంఈఓ బి.సత్తయ్య చేతుల మీదుగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అవార్డు సూర్యతేజకు అందజేత**



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: వృధాగా పోయేటటువంటి ఎన్నో పరికరాలతో పరిశ్రమలే తయారు చేయొచ్చని చదువుతోపాటు అనేక అంశాలపై అవగాహన కలిగితే సూర్యతేజ లాంటి విద్యార్థులు చాలామంది తయారవుతారని తాసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి,ఎంఈఓ బి.సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో 76వ గణతంత్ర వేడుకల్లో భాగంగా తాసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి,ఎంఈఓ బి.సత్తయ్య గార్ల చేతుల మీదుగా తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అవార్డు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ,సెయింట్ ఆన్స్ హై స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సూర్య తేజ్ కి తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అవార్డు లభించడం పాఠశాల కరస్పాండెంట్ చంటిని అభినందనలు తెలియజేశారు. విద్యార్థి దశ నుండి నూతన విధానాలను తెలుసుకొని కొత్త రూపకల్పనలు చేయాలని ఇలా చేయటం అనేది విద్యార్థి దశ నుండే అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరం ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ స్వప్న రెడ్డి కస్తూరి సెయింట్ ఆన్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ సరోజినీ నాయుడు గ్రామ పెద్దలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**సంఘం సభ్యులు కలిసికట్టుగా ముందుకు వెళ్లి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : పద్మశాలి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు వచ్చే పద్మశాలి సంఘం ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులు మల్లేశం, యువజన అధ్యక్షులు గుండమల్ల రాజు, విక్రమాదిత్య, మునిపల్లి విశ్వనాథం, నక్క ప్రభాకర్, పడిగే సత్యం, ప్రభాకర్, తౌటి భగవాన్ దాస్ మరియు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా సింగూర్ ప్రాజెక్ట్ ను అభివృద్ధి చేస్తాం

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- అధికారులతో కలిసి సింగూరు ప్రాజెక్టు పరిరక్షణంగా మార్చడానికి క్షేత్రస్థాయి పర్యటన చేసిన మంత్రి.
- ప్రాజెక్టు ఐలాండ్ లోని వాచ్ టవర్ పై రెస్టారెంట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు కు చర్యలు.
- ప్రాజెక్టు దిగువ భాగంలో 29 ఎకరాల్లో రెస్టారెంట్ ఆధునిక కాటేజీల ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించిన మంత్రి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి జిల్లాలోని పుల్కల్ మండలం లోని సింగూర్ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. సోమవారం సింగూరు ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో కలిసి మంత్రి క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. సింగూర్ ప్రాజెక్టులో 50 సీట్ల కెపాసిటీ తో నడిచే రెండు అధునాతన సౌకర్యాలతో



కూడిన బోట్లు ,స్పీడ్ బోట్లను ఏర్పాటు చేయాలని మంత్రి పర్యాటక, నీతిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున పర్యాటకులను ఆకర్షించడమే లక్ష్యంగా మాస్టర్ ప్లాన్ ,రోడ్ మ్యాప్ లను రూపొందించాలని మంత్రి టూరిజం ,ఇరిగేషన్ ,ఆర్అండ్ బి శాఖల అధికారులను ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టులో ఉన్న ఐల్యాండ్ లో వాచ్ టవర్ పైన రెస్టారెంట్, ఫుడ్ కోర్ట్, చిల్డ్రన్ ప్లే ఏరియా, ల్యాండ్ స్కేపింగ్, ఆర్ట్ స్కేపింగ్, గార్డెన్ లను అభివృద్ధి పరచాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు దిగువ భాగంలో పర్యటకులను ఆకర్షించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రాజెక్టు దికో భాగం లోని 29 ఎకరాలలో ఐదు కోట్ల రూపాయలతో అధునాతన రెస్టారెంట్, 25 అధునాతన కాటేజీలు నిర్మించాలని ఇందులో చిల్డ్రన్ ప్లే ఏరియా , ఫుడ్ కోర్ట్, గార్డెనింగ్, గ్రీనరీ, ల్యాండ్ స్కేటింగ్, పార్కింగ్ ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులు ఆదేశించారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో సింగూర్ డ్యాం పై భాగంలో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. పర్యటకుల సౌకర్యం కోసం డ్యాం పై వెళ్లడానికి అవసరమైన మెట్ల నిర్మాణం డ్యాం బండ్ వెంట పార్కు అభివృద్ధి సైక్లింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాజెక్టు పరిసరాలలో సెంట్రల్ లైటింగ్ కు అవసరమైన



ప్రతిపాదనలను ఫిబ్రవరి మొదటి వారం లోపు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంతో పాటు ఇరుగుపొరుగు రాష్ట్రాల పర్యాటకులు సింగూరు ప్రాంతం కు వచ్చేలా వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. సింగూర్ ప్రాజెక్టుకు వచ్చే పర్యాటకు లకు అధునాతన వసతులతో కూడిన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాలకు చెందిన పర్యాటకులను ఆకర్షించేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు ప్రాజెక్టు దిగువ భాగంలో, ఐలాండ్లో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టుకు వచ్చే పర్యాటకుల సౌలభ్యం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పెద్దపీట వేయాలని దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో పెద్దారెడ్డిపేట ఎక్స్ రోడ్డు నుండి సింగూర్ డ్యాం వరకు రహదారులుగా విస్తరణ చేపట్టాలని రహదారి వెంట అధునాతన లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఆర్డిఓ పాండు, నీటిపారుదల శాఖ అధికారులు జై భీమ్, నాగరాజు ,ఆర్ అండ్ బి ఇంజనీర్లు రవీందర్ ,జగదీశ్వర్, పర్యటకశాఖ అధికారి నటరాజ్, రెవెన్యూ శాఖ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణంలో భూకంపాలను తట్టుకునే పరిజ్ఞానం

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఎన్ఐటీ పూర్వ డీన్ ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ





పటాన్ చెరు మేజర్ న్యూస్: భూకంపాలను తట్టుకునేలా భవనాలను రూపొందించేందుకు అత్యాధునిక పరిజ్ఞానం, వినూత్న పద్ధతులు అందుబాటులో ఉన్నాయని ఎన్ఐటీ సూరత్కల్ మాజీ డీన్ (విద్య) ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'ఇంజనీరింగ్ భూకంప శాస్త్రం %-% గత భూకంపాల నుంచి నేర్చుకోవడం' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప నిరోధక భవన నిర్మాణ డిజైన్ కోసం బేస్ ఐసోలేషన్ టెక్నిక్, బ్రేసింగ్ సిస్టం వంటి పలు వినూత్న పద్ధతులు ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఎయిర్ బ్యాగ్ విధానంలో, భూకంపం వచ్చినప్పుడు భవనం కొద్దిగా పైకి లేచి, ప్రకంపనలు తగ్గిపోగానే యథాతథ స్థితికి వచ్చే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులో ఉ ందన్నారు. భూకంపాలు సహజంగా టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొనడం వల్ల సంభవిస్తాయని, సీస్మోగ్రాఫ్ ద్వారా దాని తీవ్రతను కొలుస్తారని చెప్పారు. భూకంప సంఘటనలకు వ్యతిరేకంగా భద్రత, స్థితిస్థాపకతను పెంచడానికి అనుగుణంగా నిర్మాణాలను రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, నిర్మాణ పద్ధతులు ప్రపంచ వ్యాప్తంగా గణనీయంగా అభివృద్ధి చెందాయని, అయితే అనేక భూకంప ప్రయోగాలు ఖరీదైనవి కావడంతో, అవి సంభవించినప్పుడు వివిధ దేశాల నిపుణులు క్షేత్ర ప్రయోగాల ద్వారా నష్టాన్ని అధ్యయనం చేయడమే గాక, డిజైన్ లోపాలను గుర్తించి, మెరుగైన ఇంజనీరింగ్ పద్ధతులను రూపొందిస్తారని వివరించారు. కుప్పకూలిపోకుండా ఊగగల, శక్తిని గ్రహించగల నిర్మాణాలను రూపొందించడం చాలా అవసరమని డాక్టర్ కట్టా స్పష్టీకరించారు. వంగే గుణము, ఉపబలం సూత్రాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, ప్రకృతి శక్తులను తట్టుకునే భవనాలను మనం సృష్టించవచ్చని, అందులో నివాసం ఉండేవారికి తగిన భద్రత కల్పించవచ్చని అన్నారు. కాన్పూర్ ఐఐటీ వెబ్ సైట్, నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఫర్ ఎర్త్ క్వేక్ ఇంజనీరింగ్ (ఎన్ఐసీఈఈ) వంటి వాటిని తరచూ సంప్రదించడం ద్వారా పలు ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టే వీలుందంటూ ప్రొఫెసర్ వెంకటరమణ విద్యార్థులను ప్రోత్సహించారు. వారడిగిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ అతిథిని విద్యార్థులకు పరిచయం చేసి, ఆయన విలువైన సమయాన్ని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిపిఎస్ ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి కి వినతి పత్రం అందజేత



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంట్రీబ్యూటరి పెన్షన్ విధానాన్ని సిపిఎస్ నుండి యుపిఎస్ కి కాకుండా సిపిఎస్ ని రద్దుచేసి నేరుగా పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పిఆర్టియు కుకునూరుపల్లి మండల అధ్యక్షులు కూరల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన విరామం సమయంలో తాహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రధానకార్యదర్శి తిరుమల వెంకటరమణ,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు మద్దూరి రాజిరెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు పిష్క రవీందర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి తిప్పన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గుండు శ్రీనివాస్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలో గుండు శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆరో వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీలో తాజా మాజీ కౌన్సిలర్



గుండు రవికుమార్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో ఆరు టీములు పాల్గొనగా ఫైనల్ యూఎస్ టీం కుమార్ టీం తలపడ్డాయి. ఫైనల్ మ్యాచ్ హోరాహోరిగా సాగగా ఉద్దెర సంఘం టీం 142 పరుగులు చేయగా యూఎస్ టీం 138 రన్స్ చేసి నాలుగు రన్స్ తేడాతో ఓడిపోవడం జరిగింది. దీంతో ఉద్దెర సంఘం టీం విజేతగా నిలవడం జరిగింది. బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిసి చైర్మన్ గడిల్ల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిద్దన్న, వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గుండు రవి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలు య-వత మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, శరీరకంగా పుష్టిగా ఉంటారని మన జీవితంలో క్రీడలు ప్రత్యేక పాత్ర వహిస్తాయని అన్నారు. ఉత్తమ బ్యాట్స్మెన్ గా అవార్డు బన్నీ సాధించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆనంద్, కొత్త రమేష్, చాకలి శ్రీనివాస్, మధుసూదన్, కాలనీ యువకులు పాల్గొన్నారు.

## బేటి బచావో -బేటి పడావో సమర్థవంతంగా అమలు




జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...బేటి బచావో -బేటి పడావో కార్యక్రమం జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశాల్లో మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో మిషన్ శక్తి మహిళా సాధికారిత కేంద్రం బేటి బచావో బేటి పడావో 10 స%శీ%,దశాబ్ది ఉత్సవాల భాగంగా బేటి బచావో బేటి పడావో పోస్టర్స్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆవిష్కరించి మరియు సిగ్నేచర్ క్యాంప్ ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలిక విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని మహిళా సాధికారత దిశగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా సంక్షేమ అధికారిని హైమావతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్, డిఇఓ, రాధా కిషన్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు మరియు,,ఇతర శాఖ ఉద్యోగులు, పాల్గొన్నారు

# పదవి లేకున్నా ప్రజా సేవ చేయాలి

## : ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత రెడ్డి - పదవి విరమణ పొందిన మున్సిపల పాలకవర్గానికి ఘన సన్మానం




నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గ సేవలు అమోఘమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణమండపంలో నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం పదవి విరమణ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునితారెడ్డిలు హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మనం చేసే సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. నర్సాపూర్ మున్సిపల్ పాలకవర్గం పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేసిందని కొనియాడారు. ఓ ఆర్ ఆర్ నుంచి మెదక్ వరకు 765 డి రోడ్డును నాలుగు లైన్లతో డివైడర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అంతేకాక నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి మరొక




అంబులెన్స్ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అమృత టు పథకంలో భాగంగా నర్సాపూర్ కు 12 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండి సేవలు అందించాలని గుర్తు చేశారు. నర్సాపూర్ అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎఫ్టిఐఎస్ నిధుల కింద 40 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అట్టి నిధులను నిలిపివేసిందని గుర్తు చేశారు. నిలిచిపోయిన నిధులను మళ్లీ తీసుకు రావడానికి కృషి చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉండి నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అంతకుముందు పదవి విరమణ పొందిన మున్సిపల్ పాలకవర్గం తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పదవి విరమణ పొందుతున్న మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తో పాటు వైస్ చైర్మన్ నహీముద్దీన్ ను మాజీ కౌన్సిలర్లను ముఖ్య అతిథులు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, మేనేజర్ మధుసూదన్, మల్లేష్ గౌడ్, రమేష్ గౌడ్ సత్యం గౌడ్ రమేష్ యాదవ్ రమేష్ యాదవ్, అంజి గౌడ్, కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్ తో పాటు మాజీ కౌన్సిలర్లు లతా రమేష్ యాదవ్, ఇస్రాత్ సిద్దిక్, ఎరుకల యాదగిరి, సంఘసాని సురేష్, గొల్ల రుక్కమ్మ ,రామ్ చందర్, సునీత బాల్ రెడ్డి, బుచ్చే ష్ యాదవ్, గోడ రాజేందర్, లక్ష్మీ నాగేష్, సరిత ఆంజనేయులు గౌడ్, లాలిత బిక్షపతి ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రతిష్ట ప్రణాళిక : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్








మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి: ఇంటర్ ప్రయోగ పరీక్షలు పటిష్ట ప్రణాళిక ద్వారా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్,ఇంటర్మీడియట్, అధికారి మాధవి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య , సంబంధిత అధికారులు తో కలిసి జనరల్ , ఒకేషనల్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించడంపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనిఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ఫిబ్రవరి 3 నుండి జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభించబడుతాయని, నాలుగు విడుతల్లో జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 6,660 మంది ప్రథమ సం, 6418 మంది ద్వితీయ సం. విద్యార్థులుమొత్తం 12484 మంది ప్రయోగ పరీక్షకు హాజరు కానున్నారు.ఈ సారి ప్రయోగశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇంటర్ బోర్డు నుండి పర్యవేక్షించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. రెవెన్యూ, పోలీస్ విద్యుత్, ఆర్టీసీ, విద్య, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షల నిర్వహణ పకడ్బందీ గా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహిస్తున్నందున విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి పరిశ్రమల చేయూత ప్రశంసనీయం : పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం కాజిపల్లి గ్రామంలో కేం టెక్ రసాయన పరిశ్రమ ఒక కోటి తొమ్మిది లక్షల రూపాయల సహకారంతో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావులు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పరిశ్రమలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. అన్ని రంగులతో పాఠశాలను అభివృద్ధిలోకి తీసుకురావడం గొప్ప విషయం అన్నారు. దాతల సహకారాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీని పరిశ్రమ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచులు సత్యనారాయణ, నరసింహ, మాజీ



ఎంపీటీసీ భార్గవ్, పరిశ్రమ ఎండి గుల్లపల్లి గోపికృష్ణ, హెచ్ ఆర్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్, సిబ్బంది, ఉపాధ్యాయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో సోమవారం నిజాంపేట్ మండల పరిధిలోని రాంరెడ్డిపేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పి.భూమయ్య కి అత్యవసర ఆరోగ్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి 200000రూపాయల చెక్కును బాధితుడికి అందజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట రమేష్ చౌహాన్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం



కొండాపూర్ మేజర్ న్యూస్:కొండాపూర్ ఎంపీడీవో శ్రీనివాస్. శివన్న గూడెం గ్రామ కార్యదర్శి ప్రసన్న లకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యోగులు అందించే సేవలకు గాను. ఇచ్చే ప్రశంస పత్రాన్ని కలెక్టర్ వల్లూరి క్రాంతి. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ తాము చేసిన సేవలకు గుర్తింపు గాను ఇచ్చిన అవార్డుకు ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లాలో

### పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం

### పెంచేందుకు పటిష్ట ప్రణాళిక విధానం అమలు

### -ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసే విధంగా చర్యలు




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న పిల్లలకు వారి తల్లిదండ్రులకు నమస్కారాలు తెలియజేశారు. పాఠశాలలు ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మెదక్ జిల్లాలో పదవ తరగతి ఇంటర్మీడియట్ 100% ఉత్తీర్ణత సాధించే దిశగా ముందుకు పోతున్నామన్నారు.ఇందుకుగాను విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల సహకరించాలని కోరారు.పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను తప్పనిసరిగా పరీక్షల సమయంలో పాఠశాలకు కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు.విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు గర్వించే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.

## సేవా కార్యక్రమాల్లో సిద్దిపేట వాసవి క్లబ్ కు ప్రత్యేక స్థానం
## ప్రముఖ సినీ నటులు పసునూరి శ్రీనివాసులు

సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట వాసవి క్లబ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆర్య వైశ్యులు సేవతో పాటు రాజకీయంగా కూడా ఎదగాలని కోరారు సినీ నటుడు, ఆర్యవైశ్య మహాసభ,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నాయకులు పసునూరి శ్రీనివాసులు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక వైశ్య భవన్ లో ఆదివారం సాయంత్రం వాసవి క్లబ్,వనిత క్లబ్ ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు పసునూరి శ్రీనివాసులు.వాసవి క్లబ్ నూతన అధ్యక్షులుగా మురం శెట్టి కుమార్,ప్రధాన కార్యదర్శిగా చిగుళ్ల పల్లి సత్యనారాయణ,కోశాధికారిగా బెజగం రమేష్,పి ఆర్ ఓ గా మర్యాల వీరేశంలు ప్రమాణ స్వీకారం చేశారు.వనిత క్లబ్ నూతన అధ్యక్షురాలిగా చిగుళ్లపల్లి మంజుల,ప్రధాన కార్యదర్శిగా బెజగం రూప,కోశాధికారిగా చిగుళ్లపల్లి ధనలక్ష్మి,పి ఆర్ ఓ గా ఆమెటి స్వప్నలు ప్రమాణ స్వీకారం చేశారు.మిగతా కార్యవర్గాన్ని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల కృష్ణమూర్తి,రీజియన్ చైర్మన్ పుల్లూరి శశాంక్ లు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పసునూరి శ్రీనివాసులు మాట్లాడుతూ వాసవి క్లబ్ లో కేవలం ఆర్య వైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉండి అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలకు అతీతంగా సేవ చేయడం క్లబ్ యొక్క ముఖ్య ఉ



ద్దేశమన్నారు.అందులో భాగంగా సిద్దిపేట వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రంలోనే చాలా ప్రత్యేక స్థానాన్ని పొందిందన్నారు.మంకాల నవీన్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలు ఒక ట్రెండ్ సృష్టించాయని అభినందించారు.అనంతరం అతిథులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు వాసవి క్లబ్ ప్రతినిధులు.అనంతరం కేస బాలయ్య ఆర్థిక సహాయంతో నిరుపేద మహిళ తౌడుపునూరి పద్మకు కుట్టు మిషన్ అందజేశారు.గంప శ్రీనివాస్,గరిపల్లి రవికుమార్ల సహకారంతో పదిమంది నిరుపేదలకు 10 కిలోల చొప్పున బియ్యంతో పాటు మరో పదిమందికి 300 రూపాయల చొప్పున పెన్షన్ అందజేశారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ని ఆశ్రయించాలి**
**-బుస్సాపూర్ గ్రామంలో మహిళల న్యాయ విజ్ఞాన సదస్సు**
**-లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా సెక్రెటరీ స్వాతి రెడ్డి**




సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: మహిళలు మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న వెంటనే 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చెయ్యాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ స్వాతి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు సమావేశం ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిచేసే చోట అనేకమంది లైంగిక వేధింపులను ఎదుర్కొంటున్నారని, వాటిపై ధైర్యంగా పోరాడాలని సూచించారు. ఆడవారికి ఎవరు ఇబ్బందులు కలిగించిన పుట్టినిల్లు అయినా, మెట్టినిల్లు అయినా, గృహహింస ఎక్కడ జరిగిన కేసు వేయవచ్చని, అది క్రిమినల్ కేసుగా నమోదు అవుతుందని అన్నారు. పని కోసం వెళ్లిన ప్రాంతంలో కూడా అనేకమంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎవరికైనా సమస్య ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆశ్రయించాలని సూచించారు. తాము కౌన్సిలింగ్ నిర్వహించి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అప్పటికీ న్యాయం జరగనప్పుడు సరైన న్యాయ సలహాలు అందిస్తామని, 15100 నెంబర్ కు ఫోన్ చేసి కావాల్సిన న్యాయ సలహాలు సూచనలు పొందవచ్చు అన్నారు. ఆడవారికి పూర్తిగా ఆ సేవలు ఉచితమని, వేరే వాళ్లకు మాత్రం నిబంధనలు పాటిస్తూ సలహాలు అందిస్తామన్నారు. మహిళలు తమ హక్కుల కోసం పోరాడితేనే తమ వంతుగా తాము సహాయం అందిస్తామని సూచించారు. సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను మాట్లాడుతూ మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం ఇవ్వాలని, అన్నివేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రూరల్ పోలీస్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి దొరికిన కాళ్ళకల్ విద్యుత్ ఏఈ కృష్ణ
### లంచం నగదు 20 వేలు రూపాయలు



తూప్రాన్ :మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కాళ్లకల్ విద్యుత్ ఏఈ కృష్ణ కాళ్లకల్ పారిశ్రామిక వాడ లోని కొండాపూర్ లో లక్కీ నూతన పరిశ్రమ ఏర్పాటుకు సంజయ్ ఘోష్ 125 ట్రాన్స్ఫార్మర్ నుండి విద్యుత్ సరఫరా కోసం వెళ్లగా ప్రభుత్వనికి కట్టాల్సిన డిడి లు కడుతూ లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 10 వేలు ఇవ్వగా ఇంకా డబ్బులు కావాలంటూ డిమాండ్ చేసారు. లంచం ఇవ్వడం ఇష్టం లేక అవినీతిశాఖ ను ఆశ్రయించారు. సోమవారం సంజయ్ ఘోష్ సోమవారం రోజు కాళ్లకల్ ఏఈ కృష్ణకు విద్యుత్ కార్యాలయంలో కి వచ్చి 20 వేలు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హైండ్ గా పట్టుకున్నారు. గత నాలుగు సంవత్సరాలు గా కాళ్ళకల్ సబ్ స్టేషన్ లో ఏఈ గా పని చేస్తూ అవినీతి కి పాలుపడి ఏసీబీ వలలో చిక్కుకున్నారు. మెదక్ రేంజ్ ఏసీబీ డిఎస్పీ సుదర్శన్ కాళ్లకల్ విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ ను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. విచారణ అనంతరం రిమాండ్ కు తరలించనున్నట్లు తెలిపారు.

## 38వ జాతీయస్థాయి రోడ్డు సైక్లింగ్ గేమ్స్ కు ఎంపికైన స్నేహ



సిద్దిపేట:మేజర్ న్యూస్: 38వ జాతీయస్థాయి ఉమెన్స్ రోడ్ సైకిల్ గేమ్స్ కు సిద్దిపేట ఖేలో ఇండియా సైక్లింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న కే.స్నేహ ఎంపికైనట్లు శిక్షకులు సంజీవ్ తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఉత్తరాఖండ్ లో జరగబోయే పోటీల్లో స్నేహ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఇక్కడ సెంటర్ లో శిక్షణ పొందుతున్న వారికి అధునాతన సౌకర్యాలు సమకూర్చితే వారు జాతీయస్థాయిలో పథకాలు తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయని కావున దాతలెవరైనా ఉంటే సహకరించాలని ఆయన కోరారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన స్నేహను రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు విజయ కాంతారావు,మల్లారెడ్డి, దత్తాత్రేయ,విజయ భాస్కర్,జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాసులు,వెంకట నరసయ్య, ఎస్.జి.ఎఫ్.సెక్రెటరీ సౌందర్య,పిడి.సుజాతలతో వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు,పీడీలు,పీఈటీలు రామేశ్వర్ రెడ్డి,కాటం శ్రీనివాస్,ప్రవీణ్,విజయ్, తదితరులు అభినందించారు.ద

## ముదిరాజు ప్రజా చైతన్య బస్సు యాత్రకు గజ్వేల్ లో ఘన స్వాగతం

గజ్వేల్ మేజర్ న్యూస్ :ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర” బస్సు యాత్రలో భాగంగా 10వ రోజు సోమవారం గజ్వేల్ నియోజక వర్గ కేంద్రానికి చేకుంది. ఈ సందర్భంగా గజ్వేల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్, ప్రెజ్ఞాపూర్ అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్, జగదేవపూర్ యూత్ అధ్యక్షులు హేమసురేష్, గుంటుకు రమేష్, పిట్ల నరేష్, నాగుముదిరాజ్, కదుల్ల దేవెంధర్ ముత్రాజ్ పల్లె ఏగొండ, ముద్దాపూర్ సామి, కొట్యాల రాజు, మర్పడగ ప్రశాంత్, బందారం సత్యం కుల పెద్దలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ నాయకులు భారీగా తరలి వచ్చి యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు. డాక్టర్ శివ ముదిరాజ్ నేతృత్వంలో చేస్తున్న బస్ యాత్ర ప్రధాన డిమాండ్ లను గుంటుకు శ్రీనివాస్ విలేకరులకు ఈ సందర్భంగా వెల్లడించారు. ముదిరాజులను బీసీ–డి నుండి బీసీ–ఏ లోకి చేర్చకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను, సామాజిక వెనకబాటు తనం, రాజకీయ వెనకబాటు తనం గురించి వివరిస్తూ



వాటిని సాధించుకోవాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నారని, దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. ఈ బస్ యాత్రలో శివ ముదిరాజ్ వెంట సిద్దిపేట శ్రీశైలం ముదిరాజ్, బ్రహ్మం ముదిరాజ్ , పిల్లి నర్సింలు, సాయికిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, దశరథం ముదిరాజ్, సైదులు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## బస్తీలో డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ 11వ వార్డు బీరప్ప బస్తీలో డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తంగా ఏర్పాటు చేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని ఓ ప్రహరీ గోడలు ఆనుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడం జరిగిందని స్థానికులు వాపోతున్నారు. దీంతో స్థానికంగా డ్రైనేజీ సమస్యలు తలెత్తి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో డ్రైనేజీ పొంగి మురుగునీరు రోడ్లపై చేరుతోందని ఈ వ్యవహారంపై అధికారులు తగు విధంగా చర్యలు తీసుకొని ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## పుల్లూరు బండ జాతరకు ఏర్పాట్లు పూర్తి -నేటి నుండి నాలుగు రోజులపాటు జరగనున్న ఉత్సవాలు



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు పుల్లూరు బండ జాతర ఉత్సవాలు జరగనున్నాయని, ఆ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ వంశపార్యంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్యులు, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పుల్లూరి కనకయ్య గౌడ్ లు తెలిపారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జాతర ఉత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చారిత్రాక నేపథ్యం కలిగి, ఎంతో ప్రాచీన దేవాలయమైన పుల్లూరు స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. జాతరలో భాగంగా నేటి సాయంత్రం రథయాత్ర నిర్వహించి స్వామి వారిని గ్రామంలో ఊరేగిస్తామని, 29వ తేదీన భక్తులు పవిత్ర స్నానాలు



చేయనున్నారని, 30న గోపాల కాలువల సేవ, జానపద సాంస్కృతిక ఉత్సవం, 31న లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం జరుపుతామని, 1వ తేదీన చక్ర తీర్థం తో జాతర ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశ పారంపర్య అర్చకులు రామకృష్ణ, శేషు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు, ఓబీసీ సెల్ రూరల్ మండలాధ్యక్షుడు గరిపల్లి వెంకటి, దేవాలయ డైరెక్టర్లు ఒగ్గు యాదయ్య, రాములు, గొడుగు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్, అంజిరెడ్డి, పెంబర్తి మల్లేశం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై ప్రజల సంతృప్తి



గజ్వేల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి పని చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన గజ్వేల్ మండలం జాలిగామలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు అధికారులతో సమన్వయంతో కలిసి ముందుకెళ్లాలని సూచించారు. రాజకీయ లబ్ది కోసం గుంట నక్కల్లాగా వేచి చూస్తున్న ప్రతిపక్ష పార్టీలకు ఎలాంటి అస్త్రాలను అందివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజాయితీ, నిబద్ధతతో, పారదర్శకంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల కనీస అవసరాలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఒక్కరికి కూడా రేషన్ కార్డును అందివ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే ప్రయత్నం చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నిజస్వరూపాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పనికిమాలిన అవాకులు, చవాకులు పేలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తమను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేస్తూ వివిధ పథకాలను అందిస్తూ ముందుకు వెళుతుందని ప్రజలు గ్రహించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్ష పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, నాయకులకు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపించినా వారికి జ్ఞానోదయం కలగకపోవడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్న గారి రాజిరెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, ములుగు మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు కాజా నయీముద్దీన్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి కొండపోచమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఫరూక్ జానీ, జాలిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు శ్రీనివాస్, కప్పు భాస్కర్, బాలయ్య గారి రాజు గౌడ్, శేర్ల భాస్కర్, పంజాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి పని చేయండి**
**- కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించండి - ప్రతిపక్ష పార్టీల నిజస్వరూపాన్ని ప్రజలకు వివరించండి : టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు**
**- అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్లాలి టిపిసిసి ప్రధాన కార్యదర్శి బండారి శ్రీకాంత్ రావు**

## మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అబ్దుల్ హమీద్



దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అబ్దుల్ హమీద్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లోకల్ బాడీ అదనపు బాధ్యతలు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకోవడం జరిగింది.

## పాఠశాలకు సౌండ్ బాక్స్‌లు అందజేసిన

### దాతకు ఘనంగా సన్మానం



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు,అందోల్ కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రాజు కురుమ తన స్వంత ఖర్చులతో సౌండ్ బాక్స్ లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాజు కురుమ ను ఘనంగా సన్మానించి అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పతకాలు - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో చెప్పిన విధంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పైన పేర్కొన్న 4 పథకాల అమలుకు పైలెట్ ప్రాజెక్టుగా ఎల్లారం గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం భాగంగా ఈ రోజు మా గ్రామ రైతులందరికీ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే భూమి లేని నిరుపేదలకు 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది. అలాగే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంద శాతం ఇస్తునమ్మన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎల్లారం గ్రామాన్ని ఎంపిక చేసినందుకుగాను తూర్పు జయప్రకాష్ రెడ్డి, అలాగే టీజీఐఐసి ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి కి మా గ్రామస్తులందరి తరపున మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటునను అని అన్నారు.



## బొల్లారం స్పెషల్ ఆఫీసర్గా కె.ఫల్గున్ కుమార్ బాధ్యతలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్గా కె.ఫల్గున్ కుమార్ ది ప్రిన్సిపల్ సెక్రెటరీ మున్సిపల్ డిపార్ట్మెంట్ ఉత్తర్వులు జారీ చేశారు.సోమవారం ఆయన బొల్లారం మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన అధికారికి కమిషనర్ మంగతాయారు, కార్యాలయ అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.మున్సిపల్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## మత్స్య,జంతుశాస్త్ర విద్యార్థుల క్షేత్ర పర్యటన



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి.జి మత్స్య,జంతు శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థుల క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం స్థానిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని సందర్శించారు.ఈ సందర్భంగా సిద్దిపేట మార్కెట్ లో దొరికే వివిధ చేపల రకాలను గుర్తుపట్టడమే కాకుండా వాటిలోని ప్రత్యేక లక్షణాలు కలిగిన చేపల అమ్మకాలు,వాటి అమ్మకాలు ధరల మధ్య ఉన్న తేడాలను తెలుసుకున్నారు.ఉత్పత్తి దారులనుండి కొనుగోలు దారుడి మధ్య మధ్యవర్తుల యొక్క పాత్రను మార్కెట్ యొక్క విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అత్యల్ప ధర కలిగిన చేపలనుండి అత్యంత విలువైన చేప జాతులను గురించి తెలుసుకున్నారు.సోమవారం మార్కెట్ లో దొరికిన పన్నెండు రకాల చేపలు రవ్వులు,బొచ్చెలు, బంగారుతీ గ,గడ్డిచేప,కొర్రమట్ట, సత్య,చంద మామ, జెల్లలు,మగూర్,ఫంగాషియస్,తిలాపియాతో పాటుగా రొయ్యలు,పీతలు,ఎండు చేపలు,రొయ్యల దుకాణాలను సందర్శించారు.అదేవిధంగా చేపల ప్రాసెసింగ్ విధానాన్ని దగ్గరగా చూడటం ఇదే మొదటిసారని చాలా మంది విద్యార్థులు పేర్కొన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి సహకారంతో చేపట్టిన ఈ పర్యటనలో విద్యార్థినీ,విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు డాక్టర్ తూమోజు జగదీశ్వరాచారి,దరావత్ రాంకుమార్,జి.వెంకటేష్ లు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహానికి భూమిపూజ



కోహెడ మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని కురుమవాడ సమీపంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం దొడ్డి కొమురయ్య విగ్రహానికి భూమిపూజ చేశారు. విగ్రహాన్ని నెలకొల్పేందుకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం కురుమ సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, మండల అధ్యక్షుడు కొనె శేఖర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోయిని నిర్మల జయరాజ్, మాజీ సర్పంచ్ జగన్రెడ్డి, చుక్క అశోక్, కుకట్ల శ్రీశైలం, పాము శ్రీకాంత్, భీంరెడ్డి తిరుపతిరెడ్డి, పెరుగు నరేందర్రెడ్డి, ఖమ్మం వెంకటేశం, గవ్వ వంశీధర్రెడ్డి, మ్యాకల చంద్రశేఖర్రెడ్డి, సారయ్య, కొంరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**- రైతులు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు**
**- ప్రజల పక్షాన పక్షాన పోరాటం చేస్తాం**
**- సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య, మమత**




కొండాపూర్ మేజర్ న్యూస్ : సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా మల్కాపూర్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరయ్య మమత లు మాట్లాడుతూ రీజ నల్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం రైతుల నుండి భూసేకరణ ప్రభుత్వం చేస్తుంది. 2013 భూ సేకరణ నిబంధనల ప్రకారం మూడు రెట్లు నష్టపరిహారం చెల్లించి భూమిని సేకరించాలని సిపిఎం తరపున పోరాటాలు చేశామని తెలిపారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తే ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అదే బాటలో పయనిస్తున్నాయని పెట్టు బడిదారులకు ఒక న్యాయము రైతులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. కేంద్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మిక చట్ట ప్రకారం కనీస వేతనం 30000 ఇవ్వాలని ఉన్న మోడీ ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు ఒకటి కూడా ఇవ్వలేదన్నారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకుంటే ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షల రూపాయల అందజేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వం భూముల నుండి ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ రైతులను. కార్మికులను దగా చేస్తున్నాయని కార్మికుల రైతుల పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

# ఫిబ్రవరి 7న లక్షల డప్పులతో చలో హైదరాబాద్ కు సిద్ధం కావాలి

## మిట్టాపల్లి సురేందర్ మాదిగ : వెల గోంతులు లక్షా డప్పుల రాష్ట్ర కోఆర్డినేటర్, నంది అవార్డు గ్రహీత



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా , అధ్యక్షతన జరిగిన ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెయ్యి గొంతులు లక్షాల డప్పుల మహా ప్రదర్శన ను సంగారెడ్డి లో వెల డప్పులతో బారీ ర్యాలీ నిర్వహించాడంతో పాటు సన్నాహక సభలో మిట్టాపల్లి సురేందర్ మాదిగ రాష్ట్ర కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రతి మాదిగ పల్లెల్లో నుండి ప్రతి మాదిగ సంకన డప్పు వెసుకోని హైదరాబాద్ కు తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ, ప్రతి మాదిగ పల్లెల్లో ఇంటికి తాళం వేసి మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ అమలు కై హైదరాబాద్లో దండోరా వెయ్యాలని పిలుపునిచ్చారు, సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు ఇస్మాయిల్ ఖాన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు సమాజంలో అన్ని కులాల, అన్ని వర్గాలు సమర్థిస్తున్నయి అన్ని అన్నారు. ఈయొక్క కార్యక్రమంలో కోళ్ళ శివ మాదిగ ఎం ఆర్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాట్లాడుతూ , సంగారెడ్డి జిల్లా నుండి డప్పు కళాకారులు మాదిగ యువకులు, మహిళలు, మేదావులు, విద్యార్థులు వెలదిగా ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సోమాశెఖర్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ జాతీయ నాయకులు,డప్పోల్ల రమేష్ మాదిగ కళామండలి రాష్ట్ర కోఆర్డినేటర్, సందె కార్తిక్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అద్యక్షులు, కోమ్ము శెఖర్ మాదిగ ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి , ఎర్రోళ్ల నర్సింలు మాదిగ ఎం ఇ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు, పెద్ద గీత మాదిగ ఎం ఎం ఎస్ రాష్ట్ర నాయకురాలు, దేవరంపల్లి అశోక్ మాదిగ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి, డప్పు రామస్వామి మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్, అబ్రహం మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు, మాతంగి చిరంజీవి మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సడాకుల కృష్ణ మాదిగ ఎం ఎస్ పి సినియర్ నాయకులు, రాంచందర్ మాదిగ ఎం ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ముక్కగల్ల కవిత మాదిగ, గందగల్ల వీరయ్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా గౌ అధ్యక్షులు, దేవులపల్లి మహేష్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, విజయ్ మాదిగ ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు, కె నవీన్ కుమార్ మాదిగ ఎం జె ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి మరియు అనుబంధ సంఘాల జిల్లా కమిటీ నాయకులు, మేధావులు, కళాకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల విద్యను ప్రోత్సహించడానికి సైకిళ్ల పంపిణీ

## స్వచ్ఛంధ సంస్థ ప్రతినీదులను అభినందించిన డిఈఓ రాధాకృష్ణ



తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ బాలికల పాఠశాలలో పేద విద్యార్థినికి బాలికల విద్యను ప్రోత్సహించడానికి సుదూర ప్రాంతాల నుండి విద్యను అభ్యసించడానికి కాలి నడకన వస్తున్న విద్యార్థినీలకు సైకిళ్ల పంపిణీ చేసి ఉదారత చాటిన డివైన్ వరల్డ్ సోషల్ సర్వీస్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ ప్రతినీదులను డిఈఓ రాధాకృష్ణ అభినందించారు. సోమవారం తూప్రాన్ బాలికల ఉన్నత పాఠశాలలో 6 గురు విద్యార్థినిలకు, అలాగే ఇస్లాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 6గురు విద్యార్థినిలకు కలిపి మొత్తం 12 మందికి 12 సైకిళ్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఈఓ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి ఉత్తమ ఫలితాలు సాధించింది గణనీయమైన మార్పు రావడం మెదక్ జిల్లా కే గర్వకారణంగా నిలిచారనీ అన్నారు. ఇలా ప్రోత్సహించడం తో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకృష్ణ, మండల విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, డివైన్ వరల్డ్ సోషల్ సర్వీస్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ ప్రతినిదులు మొజెస్, ప్రిన్స్ పాల్ వినీత్, సమీర్ కుమార్, ఏఏపిసి చైర్మన్ శ్రీమతి స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారి నియామకం

అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్పూర్ ,బొల్లారం, తెల్లాపూర్ మున్సిపాలిటీలకు సోమవారం నాడు- సి డి ఎం ఏ- గా ఉన్న జాయింట్ డైరెక్టర్ హోదాలో ఉన్న అధికారిని -నియమించడం -జరిగింది.

అమీన్పూర్ మున్సిపాలిటీకి చేరుకున్న పలుగున కుమార్, కు -కమిషనర్ జ్యోతి రెడ్డి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు,

పలుగున కుమార్ మాట్లాడుతూ....

అమీన్పూర్ తెల్లాపూర్ బొల్లారం మున్సిపాలిటీలు అభివృద్ధి చెందడానికి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యతలు ఉన్నాయి అని అన్నారు, సమర్థవంతమైన నిర్వహణ అన్ని ప్రజాసేవలను సమర్థవంతంగా అందించడానికి పనుల నిర్వహణలో మెరుగులు తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. పరిశుభ్రత- మరియు -పర్యావరణ పరిరక్షణ- గల్లీల - పరిశుభ్రత -చెత్త తొలగింపు పర్యావరణ పరిరక్షణ - పై మున్సిపాలిటీలను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ప్రజలతో సమన్వయం స్థానిక ప్రజలతో నేరుగా కనెక్ట్ అవడం వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని ప్రత్యేక అధికారి తెలియజేశారు,



# తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రికి సన్మానం

తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ ఎంపీడీవో శేషాద్రిని కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా ప్రసన్న పత్రం పొందారు ఉత్తమ ఎంపీడీవో గా ఎన్నికైన శేషాద్రిని ఎంపీడీవో కార్యాలయంలో విలేజ్ సెక్రటరీ సిబ్బంది సన్మానించారు,



# ప్రజావాణికి 65 దరఖాస్తులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ..... ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి ఐ సి సి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 65 మంది దరఖాస్తుదారులు అధికారులకు సమస్యలు విన్నవించుకుంటూ అర్జీలు సమర్పించారు .ఈ సందర్భంగా కలెక్టర మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి పరిష్కారాల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాగా రెవిన్యూ శాఖ, 25 పౌర సరఫరాల శాఖ, 2 మార్క్ ఫెడ్,1 సర్వే ల్యాండ్ రికార్డ్, 9 పంచాయితీ %ు% పిటి విభాగం, 4 పంచాయతీరాజ్, 2 మున్సిపల్ విభాగం, 9 వెల్ఫేర్ డిపార్ట్మెంట్,8 వ్యవసాయ శాఖ, 2 పోలీస్ శాఖ,1 రవాణా శాఖ %ు% ఇతర రెగ్యులేటరీ శాఖలు, 2 మొత్తం 65 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజారాణి ,ఆర్డీవో రవీందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ఆర్నాల్డ్ బాలవికాస అనాధ పిల్లల ఆశ్రమంలో దుప్పట్లు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆర్నాల్డ్





బాలవికాస్ అనాద పిల్లల ఆశ్రమంలో ఆదివారం ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని అనాధ పిల్లలతో ముచ్చటి%శీ%చి దుప్పట్లు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే తన కోరిక అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మండల ఎమ్మార్వో నాగజ్యోతి గిరిధవార్ జాన్సన్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ రఘుపతి రెడ్డి నరసింహారెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొండాపూర్ గ్రామ ప్రజల పక్షాన టీజిఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి , టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్ల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డు పంపిణీ, రైతు భరోసా ఈ పథకాలను కొండాపూర్ గ్రామం ను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిన చేసి 100 శాతం అర్హులందరికీ లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. పథకాలను కొండాపూర్ గ్రామం లో అమలు చేస్తున్నటువంటి టీజిఐఐసి నిర్మల జయప్రకాశ్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డికి. కొండాపూర్ ప్రజల పక్షాన మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.